రైతులకు బేడీలు వేయడం సిగ్గుచేటు

• మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

ఆలేరు టౌన్, డిసెంబర్ 17 : లగచర్ల రైతులకు బేడీలు వేసి ఉగ్రవాదుల్లా ఆసుపత్రికి తీసుకెళ్లడం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి జ్ఞానోదయం కలుగాలని కోరుతూ ఆలేరు పట్టణంలోని ఎస్‌బీఐ బ్యాంకు సమీపంలో బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అదానీ, అంబానీ కోసం ఫార్మాసిటీ ఏర్పాటు చేసేందుకు కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల గిరిజన రైతుల భూములను లాక్కోవాలని ప్రయత్నించారన్నారు. అడ్డుకున్న గిరిజన రైతులను 35 రోజులుగా చర్లపల్లి జైల్లో పెట్టి చిత్రహింసలకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. అరెస్టు చేసిన రైతులను విడుదల చేయాలని వారి కుటుంబ సభ్యులు పోలీస్‌స్టేషన్‌కు వెళ్తే లాఠీచార్జి చేశారని గుర్తు చేశా రు. తమను ఆదుకోవాలని రైతులు మాజీ మంత్రి కేటీఆర్ దగ్గరకు వస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని విమర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేశంగౌడ్, బీఆర్ఎస పార్టీ మండలాధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ మొగులగాని మల్లేశం, కౌన్సిలర్లు బేతి రాములు, కందుల శ్రీకాంత్, నాయకులు మొరిగాడి వెంకటేశ్, పత్తి వెంకటేశ్, కాసగల్ల అనసూయ, ఏసిరెడ్డి మహేందర్‌రెడ్డి, కృష్ణ, శ్రవణ్, మురళి, కృష్ణ, ఉప్పలయ్య, రామకృష్ణ, సంపత్ పాల్గొన్నారు.

లగచర్ల రైతుల అరెస్టు దుర్మార్గం

• భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భువనగిరి అర్బన్, డిసెంబర్ 17 : లగచర్ల రైతులను అక్రమంగా అరెస్టు చేసి థర్డ్ డిగ్రీ ప్రయోగించడం అవమానకరమని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు లగచర్ల రైతులను విడుదల చేయాలని కోరుతూ బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లగచర్లలో రైతుల భూములు అక్రమంగా గుంజుకోవడమే కాకుండా వాటిని న్యాయమైన ధర కట్టకుండా అన్యాయం చేస్తున్నారన్నారు. తమకు న్యాయం కావాలని అడిగిన రైతులను పోలీసులతో ఇష్టానుసారంగా కొట్టించి జైలులో పెట్టించడం బాధాకరమన్నారు. రైతులను రాజు చేయాలని బీఆర్‌ఎస్ ప్రభుత్వం చూస్తే.. కాంగ్రెస్ సర్కారు బేడీలు వేసి జైల్లో పెట్టించిందని పేర్కొన్నారు. రైతుల పక్షాన పోరాడిన వారి పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు.

రైతులను విడుదల చేయకుంటే ఆందోళనలు : కంచర్ల రామకృష్ణారెడ్డి

లగచర్ల రైతులను జైలు నుంచి విడుదల చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు, ఆందోళనలు చేపడుతామని బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. రైతులు, మహిళలు, వృద్ధులని చూడకుండా కొట్టడం ఏ రాష్ట్రం చేయలేదని పేర్కొన్నారు. రైతుల చేతులకు బేడీలు వేసి జైల్లో పెట్టించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ పట్టణ, మండలాధ్యక్షులు ఏవీ కిరణ్‌కుమార్, జనగాం పాండు, నాయకులు ఎన్నబోయిన ఆంజనేయులు, బీరు మల్లయ్య, నువ్వుల సత్యనారాయణ, రమేశ్, శ్రీనివాస్, సిద్దుల పద్మ, రత్నపురం పద్మ, నర్సిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించాలి

• బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు బీఆర్‌ఎస్ నాయకుల వినతి
• లగచర్ల రైతుల అక్రమ అరెస్టులపై జిల్లా వ్యాప్తంగా నిరసనలు

రాజాపేటలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

యాదగిరిగుట్టలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇస్తున్న బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య, నాయకులు

యాదగిరిగుట్ట, డిసెంబర్ 17 : లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సద్బుద్ధి ప్రసాదించాలని రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్‌ను బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు కోరారు. లగచర్ల రైతుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం జిల్లా వ్యాప్తంగా బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాలు అందజేశారు. యాదగిరిగుట్ట పట్టణంలో బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్‌లోని లగచర్లలో పేద రైతుల భూములు బలవంతంగా లాక్కునేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. కార్యక్రమంలో మదర్ డెయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ పట్టణ సెక్రటరీ పాపట్ల నరహరి, కౌన్సిలర్ బూడిద సురేందర్, నాయకులు గడ్డమీది రవీందర్‌గౌడ్, మిట్ట వెంకటయ్య, గడ్డం చంద్రం, రామస్వామి, శ్రీధర్, భాస్కర్‌గౌడ్, వాసు, వీరేశం, బాబూరావు, దావూద్, నర్సింహులు, చిరంజీవి, రమేశ్, క్రాంతి, శేఖర్, కన్నప్ప, రాజు పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి బీఆర్‌ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఆ పార్టీ మండలాధ్యక్షుడు సట్టు తిరుమలేశ్, పట్టణ అధ్యక్షుడు బెడిద వీరేశం, నాయకులు భాస్కర్‌గౌడ్, మధుసూదన్‌రెడ్డి, జశ్వంత్, వెంకటేశ్వర్‌రెడ్డి, రాజు, హరినాథ్, రాజు, కోటయ్య, భిక్షపతి, కృష్ణ, దాసు, రాజు, బాలకృష్ణ, కనకయ్య, కుమారుగౌడ్, మనోహర్ పాల్గొన్నారు

ఆత్మకూరు(ఎం) : మండలంలోని సింగారంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, సెక్రటరీ జనరల్ పంజాల వెంకటేశ్‌గౌడ్, నాయకులు బాషబోయిన ఉప్పలయ్య, అరుణ, దశరథగౌడ్, యాదగిరి, సత్తయ్య, శ్రీహరి, విజయ్, లక్ష్మీనారాయణ, నాగరాజు, ఉపేందర్‌రెడ్డి, సైదులు, శంకర్, సత్యనారాయణ, రషీద్ పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి బీఆర్‌ఎస్ మండల నాయకులు వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచులు బిచ్చునాయక్, ఇమ్మడి మల్లప్ప, గుగులోతు భాస్కర్, మాజీ ఎంపీటీసీలు పలుగుల నవీన్ కుమార్, రాజేశ్‌నాయక్, నాయకులు భాస్కర్ నాయక్, ఎం.భాస్కర్, బాలు పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి నిరంకుశ పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. నాయకులు మొగుళ్ల శ్రీనివాస్, డేగల పాండరి, ఏనుగు అంజిరెడ్డి, పల్సం రమేశ్, అఫ్రోజ్, మల్లారెడ్డి, వెంకన్న, ప్రభాకర్, స్వామి, మారయ్య, రాజు పాల్గొన్నారు.

బీబీనగర్ : రైతులకు బేడీలు వేసి జైల్లో నిర్బంధించడం విచారకరమని బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు అన్నారు. మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్, నాయకులు బొక్క జైపాల్‌రెడ్డి, చింతల సుదర్శన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, ప్రభాకర్, బాలచందర్, రవికుమార్, మోహన్‌రెడ్డి, శ్రీశైలం, దేవేందర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, నగేశ్, వెంకటేశ్, వంశీగౌడ్ పాల్గొన్నారు.

భూదాన్ పోచంపల్లి : పట్టణంలో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బాతుక లింగస్వామి, మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కందాల సుధాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు సామల మల్లారెడ్డి, కుడికాల అఖిల, నాయకులు చిలువేరు బాలనరసింహ, గునిగంటి మల్లేశంగౌడ్, మాధవరెడ్డి, బాలచంద్రం, సుధాకర్‌రెడ్డి, కిరణ్, మహేశ్, సుదర్శన్, ప్రభాకర్, అంజమ్మ, రాజమణి, ప్రభాకర్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు 17 : బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి బీఆర్‌ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండలాధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్ మాట్లాడుతూ లగచర్ల గిరిజన రైతులను జైల్లో నిర్బంధించి రాక్షసానందం పొందుతున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చౌగోని సత్యంగౌడ్, మాజీ ఎంపీటీసీ పూలపల్లి జనార్దన్‌రెడ్డి, నాయకులు చలపతిరెడ్డి, దేవగిరి, వెంకట్‌రెడ్డి, నర్సిరెడ్డి, పరమేశ్, కిరణ్, రవి, నరేందర్, రమేశ్, నరేశ్, పరశురాములు పాల్గొన్నారు.

మోత్కూరు : లగచర్ల రైతులపై ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఆపాలని బీఆర్‌ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. పట్టణంలోని పోతాయిగడ్డలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల, మున్సిపాలిటీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేశ్, జంగ శ్రీను, నాయకులు సామ పద్మారెడ్డి, పురుగుల మల్లయ్య, బయ్యని పిచ్చయ్య, తిరుమలేశ్, అనిల్‌కుమార్, శ్రీను, అమరేందర్, విద్యాసాగర్, శైలజ, మత్స్యగిరి, అనిత, లక్ష్మణ్, శ్రీను, జలాల్, ఇంద్రశేఖర్ పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని వెల్మజాల గ్రామంలో బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి బీఆర్‌ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండలాధ్యక్షుడు ఎండీ ఖలీల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మందడి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ లగచర్ల రైతులకు బేడీలు వేసి జైల్లో పెట్టడం హేయమైన చర్య అన్నారు. రైతుల భూములను బలవంతంగా తీసుకుంటే సహించేది లేదని హెచ్చరించారు. నాయకులు గడ్డమీ ది పాండరి, సంగి బాలకృష్ణ, సంగి బాలకొమురయ్య, జోలం అశోక్, పాండు, సిద్ధులు, రామచంద్రు, మహోదయ్, దయాకర్, రంజిత్‌రెడ్డి, భిక్షం, నవీన్‌కుమార్, రాజురెడ్డి పాల్గొన్నారు.

మోటకొండూర్ : మండల కేంద్రంలో బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి బీఆర్‌ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా రాజ్యాంగాన్ని కాలరాస్తుందన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండలాధ్యక్షుడు బొట్ల యాదయ్య, మాజీ ఎంపీటీసీ పన్నాల అంజిరెడ్డి, నాయకులు అనంతుల జంగారెడ్డి, బురాన్, యాదిరెడ్డి, మధు, వెంకటేశ్, లక్ష్మీనారాయణ, బుచ్చిరెడ్డి, ప్రశాంత్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మల్యాల గ్రామంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పోలగాని వెంకటేశ్ గౌడ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అని చెప్తూ బలవంతగా భూమి సేకరించడంతోపాటు నిరసన తెలిపిన రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి, నాయకులు కట్ట శ్రీకాంత్‌గౌడ్, పెద్దిరెడ్డి మల్లారెడ్డి, జూపల్లి భరత్‌కుమార్, మల్లేశం, నర్సింహ, రమేశ్, ఉపేందర్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : సింగారంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు

తుర్కపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

బీబీనగర్ : అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇస్తున్న బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు

వలిగొండలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

భూదాన్ పోచంపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

అడ్డగూడూరులో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

మోత్కూరులో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

గుండాల : వెల్మజాల గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

మోటకొండూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు యాదయ్య

బొమ్మలరామారం : మల్యాలలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

రైతులపై అక్రమ కేసులను ఎత్తివేయాలి

• మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్, డిసెంబర్ 17 : లగచర్ల రైతుల అరెస్టు అప్రజాస్వామికమని, వారిపైన పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసి విడుదల చేయాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ చౌటుప్పల్ పట్టణంలోని బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి అల్లుడి ఫార్మా కంపెనీ స్థాపన కోసం రైతుల భూములు అమ్మనందుకు ఈ దారుణానికి ఒడిగట్టారన్నారు. రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా మోసం చేస్తుందని ఆరోపించారు. అనారోగ్యానికి గురైన రైతుకు బేడీలు వేసి దవాఖానకు తరలించడం దుర్మార్గమన్నారు. రైతుల సంక్షేమం కోసం కేసీఆర్ తెచ్చిన పథకాలన్నింటినీ ఆపివేసిన ఘనత కాంగ్రెస్‌దేనని పేర్కొన్నారు. ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, మాజీ జడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి, మల్లేశ్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, మల్లేశంగౌడ్, పరమేశ్, వెంకటేశంయాదవ్, బాలరాజు, కృష్ణయ్య, యాదగిరి, బాలరాజు, పర్వతాలు యాదవ్, నర్సింహగౌడ్, మహేశ్వర్‌రెడ్డి, స్వామిగౌడ్, వెంకటేశం, యాదయ్య, అక్తర్ పాషా, చాంద్‌పాషా, లింగేశ్, మహేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

• మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

సమగ్ర శిక్షా ఉద్యోగుల దీక్షలో పాల్గొని మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

భువనగిరి కలెక్టరేట్, డిసెంబర్ 17 : ప్రభుత్వం సమగ్ర శిక్షా ఉద్యోగుల పట్ల మొండివైఖరి వీడి రెగ్యులరైజ్ చేయాలని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. న్యాయమైన సమస్యల పరిష్కారం, రెగ్యులరైజ్ కోసం కలెక్టర్ కార్యాలయం వద్ద 8రోజులుగా చేపడుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల దీక్షలకు మంగళవారం ఆమె మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో అనేక శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేశారన్నారు. ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లకు వేతనాలు పెంచి, కేజీబీవీల్లో పనిచేసే ఉద్యోగులకు న్యాయం చేశారని తెలిపారు. విద్యుత్ శాఖలో పని చేసే కాంట్రాక్ట్ ఉద్యోగులు, హెల్పర్లను రెగ్యులర్ చేసి వారి కుటుంబాల్లో వెలుగులు నింపారన్నారు. సమగ్ర శిక్షా ఉద్యోగులకు అండగా ఉంటామని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సమ్మెకు జిల్లా ఎంఈఓల సంఘం నాయకులు నాగవర్ధన్‌రెడ్డి, సురేశ్‌రెడ్డి, లక్ష్మి, యామిని, రఘురామిరెడ్డి, రమేశ్, సెక్టోరియల్ అధికారి లింగారెడ్డి, ప్రభుత్వ టీచర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కృష్ణమూర్తి తదితరులు సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో సమగ్ర ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మంగ పాండరి, కార్యదర్శి తిరుపతి, నాగార్జున, కవిత, అరుణ, భవాని, సంధ్య, కృష్ణ, సునీత, సురేందర్ పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ సురేశ్‌కు పరామర్శ


మాజీ సర్పంచ్ సురేశ్‌ను ఓదార్చుతున్న మాజీ ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి

భువనగిరి కలెక్టరేట్, డిసెంబర్ 17 : మండలంలోని తాజ్‌పూర్ గ్రామ మాజీ సర్పంచ్ బొమ్మారపు సురేశ్ తండ్రి యాదగిరి మంగళవారం మృతిచెందాడు. మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి మంగళవారం సురేశ్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. యాదగిరి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా నాయకుడు ర్యాకల శ్రీనివాస్, మండలాధ్యక్షుడు జనగాం పాండు, నాయకులు వెంకట్, ఓంప్రకాశ్‌గౌడ్, రాఘవేందర్‌రెడ్డి, సుధాకర్, యశీల్‌గౌడ్, ఆంజనేయులు, శ్రీనివాస్‌రెడ్డి, కొండల్, అశోక్ ఉన్నారు.

హామీల అమలులో సర్కార్ విఫలం : బీఆర్‌ఎస్


శారాజీపేటలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ మండల సెక్రటరీ జనరల్ రాంనర్సయ్య

ఆలేరు రూరల్, డిసెంబర్ 17 : హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్‌ఎస్ మండల సెక్రటరీ జనరల్ రచ్చ రాంనర్సయ్య అన్నారు. మండలంలోని శారాజీపేటలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్పంచులు లేక గ్రామాలు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తే ఓడిపోతామనే భయంతోనే వాటి నిర్వాహణకు సర్కార్ ముందుకు రావడం లేదని ఆరోపించారు. బీఆర్‌ఎస్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి పథంలో ముందున్నాయని గుర్తు చేశారు. సమావేశంలో నాయకులు కంతి మహేందర్, మొరిగాడి అశోక్, సురేశ్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో డీఈఓ ఆకస్మిక తనిఖీ

విద్యార్థులకు సూచనలిస్తున్న డీఈఓ సత్యనారాయణ

రాజాపేట, డిసెంబర్ 17 : మండలంలోని రఘునాథపురం ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను డీఈఓ కందుల సత్యనారాయణ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం విద్యార్థుల సంఖ్య పెంచాలని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని సూచించారు. పదో తరగతి విద్యార్థుల విద్యాభ్యాసాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం వంటలను పరిశీలించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఆయన వెంట అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్, ఎంఈఓ చందా రమేశ్, ప్రధానోపాధ్యాయుడు మనోజ్‌కుమార్ ఉన్నారు.

ప్రయాణికులతో మర్యాద పూర్వకంగా ప్రవర్తించాలి

• ఆర్టీసీ నల్లగొండ రీజినల్ మేనేజర్ జానిరెడ్డి

యాదగిరిగుట్ట, డిసెంబర్ 17 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల పట్ల మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని టీజీఎస్ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జానిరెడ్డి అన్నారు. ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన ఆయన మొదటిసారిగా మంగళవారం యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపోను సందర్శించారు. ఈ సందర్భంగా డిపో ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఉద్యోగులతో ఆయన మాట్లాడారు. కండీషన్, పరిశుభ్రమైన బస్సులను ప్రయాణికులకు అందజేయాలని గ్యారేజీ ఉద్యోగులకు సూచించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీనివాస్, అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్‌రెడ్డి, ఉద్యోగులు శ్రీనివాస్, జాకబ్, ముత్యాలు, నరసింహ, డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి మరో చంద్రబాబు

• మాల మహానాడు రాష్ట్ర నాయకుడు నర్సింహ


సమావేశంలో మాట్లాడుతున్న శేపూరి నర్సింహ

చౌటుప్పల్, డిసెంబర్ 17 : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరో చంద్రబాబులా, బీజేపీ అధికార ప్రతినిధిగా మాట్లాడటం విడ్డూరంగా ఉన్నదని మాలమహానాడు రాష్ట్ర నాయకుడు శేపూరి నర్సింహ అన్నారు. చౌటుప్పల్ మార్కెట్ యార్డులో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మొన్నటి ఎన్నికల్లో మాలలు ఏకతాటిగా కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చారన్నారు. కానీ.. సీఎం రేవంత్‌రెడ్డి ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇవ్వడం బాధాకరమని పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఎస్సీ వర్గీకరణ మాలలకు వ్యతిరేకంగా ఉన్నదని చెప్పాడని గుర్తు చేశారు. అయినా.. తెలంగాణ సీఎం మద్దతు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణకు సానుకూలంగా ఉండడాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 19న అసెంబ్లీ ముట్టడి చేస్తున్నామన్నారు. మాలలంతా పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు సాతిరి రమేశ్, అనమల్ల నాగరాజు, కట్ట శంకర్, వల్లబోతు భాస్కర్, కాసమల్ల శంకర్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు దండు మల్కాపురం విద్యార్థుల ఎంపిక


రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

చౌటుప్పల్ రూరల్, డిసెంబర్ 17 : మండలంలోని దండు మల్కాపురం గ్రామానికి చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. గత నెల 29న ఆలేరులో జరిగిన జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థినులు యు.మేఘన, యు.శ్రీజ, 6వ తరగతి విద్యార్థి ఎస్‌కే అలీ అండర్-14 విభాగంలో ఎంపికయ్యారు. ఈ నెల వనపర్తిలో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో వీరు పాల్గొననున్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.నర్సింహారెడ్డి, పీడీ భావన, ఉపాధ్యాయులు అభినందించారు.

పత్తి రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

• కలెక్టర్ హనుమంతరావు

నెమిలకాల్వ సీసీఐ కొనుగోలు కేంద్రంలో పత్తిలో తేమ శాతాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ హనుమంతరావు

వలిగొండ, డిసెంబర్ 17 : పత్తి రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మండలంలోని నెమిలకాల్వ గ్రామ పరిధిలోని వెంకటేశ్వర శ్రీసాయి జిన్నింగ్ మిల్లును మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీసీఐ కొనుగోలు కేంద్రానికి రైతులు తెచ్చిన పత్తి తేమ శాతాన్ని పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పండించిన పత్తిని దళారులకు అమ్మి ఆర్థికంగా నష్టపోవద్దన్నారు. సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులు పత్తిలో తేమ 8శాతానికి మించకుండా చూసుకోవాలన్నారు. పత్తి అమ్మిన రైతుల ఖాతాల్లో 48 గంటల్లో డబ్బులు వేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచన మేరకు సర్టిఫైడ్ కంపెనీల విత్తనాలు కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు. తాసీల్దార్ పి.శ్రీనివాస్‌రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులు దాతల సహకారాలను సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్

భువనగిరి కలెక్టరేట్ : విద్యార్థులు దాతల సహకారాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో దివీస్ లేబొరేటరీస్ ఆధ్వర్యంలో రూ.18.90లక్షల విలువైన కాటన్ బ్లాంకెట్లను సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు మంగళవారం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చలి నుంచి రక్షించేందుకు 7,500 మంది విద్యార్థులకు బ్లాంకెట్లు ఇచ్చిన దివీస్ వారికి ధన్యవాదాలు తెలిపారు. అదనపు కలెక్టర్ వీరారెడ్డి, డీఈఓ సత్యనారాయణ, సంక్షేమ శాఖ అధికారి మాదయ్య, రవీందర్, పి.సుధాకర్ పాల్గొన్నారు.

అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు : డీఏఓ గోపాల్


యాదగిరిగుట్ట : గౌరాయిపల్లిలో ఎరువుల దుకాణంలో స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న డీఏఓ గోపాల్

యాదగిరిగుట్ట, డిసెంబర్ 17 : ప్రభుత్వం నిర్ధారించిన ధరలకే ఎరువులు, విత్తనాలను విక్రయించాలని, అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని డీఏఓ బి.గోపాల్ హెచ్చరించారు. మండలంలోని కాచారం, మాసాయిపేట, గౌరాయిపల్లి గ్రామాల్లో ఏఓ సుధారాణితో కలిసి మంగళవారం ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల స్టాక్, రిజిస్టర్, ఈఓపీఎస్ మెషిన్లను పరిశీలించారు. రోజూ తప్పకుండా స్టాక్ బోర్డులను రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. అనంతరం రైతు వేదికలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏడీఏ శాంతినిర్మల, ఏఓ సుధారాణి పాల్గొన్నారు.